క్లుప్తంగా

ట్యాంకర్లతో తాగునీటి సరఫరా


ట్యాంకర్ వద్ద నీరు పట్టుకుంటున్న కాలనీ వాసులు

కొలిమిగుండ్ల: మండల కేంద్రం కొలిమిగుండ్ల రెండు కాలనీల ప్రజలకు ట్యాంకర్లతో తాగునీటి సరఫరా చేస్తున్నారు. చల్లా కాలనీ, నాయినపల్లె రోడ్డులో నీటి సమస్య ఉండటంతో గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో రెండు ట్యాంకర్లతో నీటి సరఫరా అందిస్తున్నామని సర్పంచ్ శివరాముడు చెప్పారు. కాలనీల ప్రజలకు నీటి విషయంలో ఇబ్బందులు పడకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నామన్నారు. మిగిలిన కాలనీల్లో మంచినీటి పథకం ద్వారా కుళాయిలకు నీటి సరఫరా అందిస్తున్నామన్నారు. ఈ రెండు కాలనీలకు నీరు అందక పోవడంతో ట్యాంకర్లు ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ తెలిపారు.

అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి


అగ్నిమాపక పరికరాలను ఉపయోగించి మంటలు ఆర్పే తీరును వివరిస్తున్న నరసింహులు

బనగానపల్లె రూరల్ : ఆసుపత్రుల్లో అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు వైద్య సిబ్బంది అప్రమత్తంగా మెలగాలని బనగానపల్లె అగ్నిమాపక శాఖ అధికారి నరసింహులు సూచించారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా బుధవారం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోని వైద్య సిబ్బందికి విద్యుత్, అగ్ని ప్రమాదం సంభవిస్తే తీసుకావాల్సిన జాగ్రత్తలపై ఆయన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సుజాత అగ్నిమాపక సిబ్బంది ఈశ్వర్ నాయక్, ఎస్ఎన్ఆర్ నాయక్, శ్రీనివాసులు, భాస్కర్‌రెడ్డి,కాశీశ్వరుడు పాల్గొన్నారు.

నేటి నుంచి చౌడేశ్వరీ తిరునాల

బేతంచెర్ల : పట్టణ సమీపాన కొలుములపల్లె రహదారిలో వెలసిన చౌడేశ్వరీమాత తిరునాల ఉత్సవాలు గురువారం రాత్రి నుంచి ప్రారంభం అవుతాయని నిర్వాహకులు గౌరిహుసేన్ రెడ్డి తెలిపారు. 18 నుంచి 21వ తేదీ వరకు అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

21న బండలాగుడు పోటీలు

చౌడేశ్వరీ తిరునాల సందర్భంగా 21న రాష్ట్ర స్థాయి ఆరు, ఆరుపండ్లలోపు వృషభాలకు బండలాగుడు పోటీలను నిర్వహిస్తున్నట్లు గౌరిహుసేన్‌రెడ్డి తెలిపారు. విజేత వృషభాల యాజమానులకు రూ.50వేలు, రూ. 40వేలు, రూ.30వేలు, రూ.20వేలు, రూ. 10 వేలు చొప్పున బహుమతులు అందజేస్తాన్నారు. వివరాలకు 9440463977, 9440773232 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

భక్తిశ్రద్ధలతో మైసూరమ్మ జయంతి


గ్రామోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

కోవెలకుంట్ల: మండలంలోని కంపమల్ల గ్రామంలో వెలసిన మహిషాసురమర్దిని(మైసూరమ్మ) ఆలయంలో అమ్మవారి జయంతి వేడుకలను బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారికి అభిషేకం, అర్చన, పంచామృతాభిషేకం తదితర పూజలు చేశారు. అనంతరం సర్పంచ్ లోకేశ్వరరెడ్డి, ఎంపీటీసీ సుధాకర్‌రెడ్డి, గ్రామ పెద్ద వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారి ఉత్సవ విగ్రహంతో గ్రామోత్సవం నిర్వహించారు.

నేడు రాతి దూలం పోటీలు

డోన్ టౌన్ : మండలంలోని గోసానిపల్లె గ్రామంలో శ్రీరామనవమిని పురస్కరించుకొని గురువారం న్యూ క్యాటగిరి ఎద్దులకు రాతి దూలం పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు, నిర్వాహకులు తెలిపారు. ఉదయం 10.45 గంటలకు శ్రీసీతారాముల కల్యాణోత్సవం ఉంటుందన్నారు. మధ్యాహ్నం 2గంటల నుంచి రాతి దూలం పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గెలుపొందిన వృషభాల యాజమానులకు వరుసగా రూ. 40వేలు, రూ.30వేలు, రూ.20వేలు, రూ.10 వేలు, రూ.5వేలు చొప్పున అందజేస్తామన్నారు.

వాల్మీకి మహర్షికి నివాళి

డోన్ : శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని రామాయణ మహాకావ్యం సృష్టికర్త వాల్మీకి మహర్షి విగ్రహానికి బుధవారం ఆ సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విగ్రహ ఆవరణలో చలివేంద్రాన్ని కూడా వారు ప్రారంభించారు. నాయకులు టెంకాయల కేశవయ్య, ఆర్మీ రామయ్య, పూల శ్రీను, ధర్మవరం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

నాటుసారా స్వాధీనం

బేతంచెర్ల: మండల పరిధిలోని రేపల్లె సుంకులమ్మ ఆలయం సమీపాన నాటుసారా విక్రయాలు జరుపుతున్నారనే సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్లు ఎస్ఐ శివ శంకర్ నాయక్ బుధవారం తెలిపారు. వెల్దుర్తి మండలం సిద్దన్నగట్టు గ్రామానికి చెందిన రామ నాయుడు 30 లీటర్ల నాటుసారా వదిలిపెట్టి పారిపోయాడని చెప్పారు. అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ వెల్లడించారు.

వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యం

- కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పని చేయాలి
- ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలి
- మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి



టీడీపీని వీడి మంత్రి బుగ్గన సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన గూటుపల్లె గ్రామస్తులు, ఆర్ రంగాపురం గ్రామస్తులు

బేతంచెర్ల: వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పని చేయాలని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి పిలుపునిచ్చారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ, స్టేట్ మైనార్టీ కార్పొరేషన్ డైరక్టర్లు ముర్తుజావలీ, వాల్మీకి ఫెడరేషన్ డైరక్టర్ మురళీకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని షిర్డీ సాయిబాబా కల్యాణ మండపంలో నిర్వహించిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో మంత్రి మాట్లాడారు. ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూర్చిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. పార్టీలు, కుల మతాలు, వర్గాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా పేదలందరికీ సీఎం జగనన్న సంక్షేమ పథకాలు వర్తింపజేశారని గుర్తు చేశారు. దళారీల మాటే లేకుండా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లోకి నేరుగా సంక్షేమ పథకాల నగదును జమ చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు. ఈ విషయాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మీ కుటుంబానికి లబ్ధి చేకూరింటేనే అండగా నిలువాలని ధైర్యంగా చెబుతున్న ఏకైక సీఎం జగనన్నే అనే విషయాన్ని అర్థం చేసుకుని విస్తృతంగా ప్రచారం చేయాలని కార్యకర్తలు, నాయకులకు ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శివ లక్ష్మి, మద్దిలేటి స్వామి చైర్మన్ రామచంద్రుడు, సింగిల్ విండో అధ్యక్షుడు నారాయణ, వైస్ఎంపీపీ రంగస్వామి, వైస్ చైర్మన్ నాగ వెంకటేశ్వర్లు, సీతారామాపురం, గోరుమానుకొండ, ఆర్ఎస్ రంగాపురం సర్పంచ్‌లు వేణుగోపాల్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, గుమ్మగాల్ల రాజు, వైఎస్సార్‌సీపీ పట్టణ, మండల కన్వీనర్లు తిరుమలేశ్వర్‌రెడ్డి, ఖాజా, నాయకులు గూని నాగరాజు, లక్ష్మిరెడ్డి, మునేశ్వర్‌రెడ్డి, డక్కి శేఖర్, మల్దిరెడ్డి, యాకోబ్, చింతల నాగిరెడ్డి, మహేష్, కుమార్, మధు, నిరంజన్, హరి, సలీమ్, దస్తగిరి, ఇస్మాయిల్, ఎద్దులన్న పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి కొనసాగుతున్న వలసలు

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి వలసల పరంపర కొనసాగుతూనే ఉంది. వివిధ గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు బుధవారం ఆ పార్టీ వీడి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీ కండువా కప్పుకున్నారు.

గూటుపల్లె గ్రామానికి చెందిన 100 మంది వైఎస్సార్‌సీపీలో చేరిక

మండల పరిధిలోని గూటుపల్లె గ్రామానికి చెందిన 100 మంది టీడీపీకి చెందిన నాయకులు, కార్యర్తలు వైఎస్సార్‌సీపీలో చేరారు. ఆ గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు బీరవోలు నాగేశ్వర్‌రెడ్డి, వెంకట స్వామి, సర్పంచ్ శ్రీరాములు ఆధ్వర్యంలో టీడీపీని వీడి రంగస్వామి, రాజశేఖర్, రంగయ్య, రంగడు, శేషు, ఎల్లయ్య, బాషా ఇద్రూస్, పెద్దయ్య, మద్దిలేటి, సంజీవ, లక్ష్మయ్య, పెద్ద శ్రీను, రవి నాయుడు, మధు, నాగ మద్దిలేటి, కళ్యాన్, రాజు, నరసింహుడు, బాలన్న, క్రిష్ణమూర్తితో పాటు మరో 80 మంది మంత్రి బుగన్న సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు.

ఆర్ఎస్ రంగాపురం గ్రామం నుంచి 70 మంది

ఆర్ ఎస్ రంగాపురం గ్రామానికి చెందిన గుర్రెడ్డి, నారాయణరెడ్డి, బలరామిరెడ్డి, సాంబశివారెడ్డి, నాగయ్య, సుబ్బయ్య, మధు బాబు, మహేంద్ర, వెంకట్రామి రెడ్డి, మధు షావలి, కాంతారెడ్డి, కుమ్మరి మధు సూధన్ తోపాటు మరో 68 మంది టీడీపీని వీడి మంత్రి బుగ్గన సమక్షంలో వైస్సార్‌సీపీలో చేరారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన 40 మంది హెచ్ కొట్టాల గ్రామస్తులు

హెచ్ కొట్టాల గ్రామానికి చెందిన పెద్ద తిమ్మన్న కుమారుడు మారెన్న, మద్దిలేటి, కంబగిరి, హరి, రవి, చిన్న తిమ్మన్న, పెద్ద మారెన్న, వెంకటేశ్వర్లు, శివ, ప్రకాశ్, గురుమూర్తి, రుద్ర, వెంకటేష్ , చిన్న గురుమూర్తి, రామ మద్దిలేటి, వెంకట సుబ్బయ్యతోపాటు మరో 24 మంది టీడీపీని వీడి గిద్దంగుల శాఖ డైరక్టర్ బాబుల్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి బుగ్గన సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వైస్సార్‌సీపీలో చేరిన వారందరికీ మంత్రి బుగ్గన పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన మేలును ప్రజలకు వివరించాలని మంత్రి సూచించారు. కార్యకర్తలు, నాయకులకు అన్నివిధాలుగా అండగా ఉంటామని, వైఎస్సార్‌సీపీ విజయానికి అంకితభావంతో కృషి చేయాలని మంత్రి సూచించారు. కనివినీ ఎరుగని విధంగా డోన్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన మంత్రి బుగ్గనకు హాట్రిక్ విజయాన్ని అందిస్తామని ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు బాలీశ్వర్ రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.


వైఎస్సార్‌సీపీలో చేరిన కొత్తకొట్టాల కార్యకర్తలతో మంత్రి బుగ్గన

అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణం


పాతపేట శ్రీరాముల దేవాలయంలో సీతారాములు కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం


పలక చింత మాను ఆంజనేయస్వామి ఆలయంలో స్వామివారి కల్యాణ దృశ్యం


కల్యాణం తిలకించేందుకు తరలివచ్చిన భక్తులు

డోన్ టౌన్ : శ్రీరామ నవమి పండుగను బుధవారం ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. డోన్ పట్టణంతోపాటు గ్రామాల్లో సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా సాగింది. సీతారాముల కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు పెద్దఎత్తున తరలిరావడంతో ఆలయాలు కిటకిటలాడాయి. కల్యాణోత్సవం సందర్భంగా భక్తులకు వడ పప్పు, పానకం పంపిణీతో పాటు మధ్యాహ్నం అన్నదానం చేశారు.

ప్యాపిలి: మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో బుధవారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. రామాలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సీతారాముల కల్యాణోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు.

బేతంచెర్ల : మండల కేంద్రం బేతంచెర్లతపాటు గ్రామాల్లో శ్రీరామనవమిని పురస్కరించుకొని సీతారాముల కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి సీతారాముల కల్యాణాన్ని తిలకించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

గ్రామ స్వరాజ్యం వైఎస్సార్‌సీపీతోనే సాధ్యం



ఎన్నికల ప్రచారం చేస్తున్న బుగ్గన అర్జున్‌రెడ్డి, జంగాల పేట కాలనీలో మహిళతో మాట్లాడుతున్న అర్జున్ రెడ్డి

డోన్ : గ్రామ స్వరాజ్యం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే సాధ్యమని, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చారని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తనయుడు బుగ్గన అర్జున్ రెడ్డి గుర్తు చేశారు. పట్టణ పరిధిలోని 14వ వార్డులో బుధవారం కౌన్సిలర్ టమటం లక్ష్మీదేవి, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ చిన్నకేశవయ్యగౌడ్ దంపతులతో పాటు 15వ వార్డు కౌన్సిలర్ సుకన్యల ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్లు లేని నిరుపేదలకు 30లక్షల మందికి ఇంటి స్థలాలు మంజూరు చేసి గృహాలు నిర్మించుకునేందుకు నిధులు విడుదల చేసిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. మహిళల ఆర్థిక స్వావలంభన కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు పోస్టుపసాద్, కౌన్సిలర్లు దినేష్‌గౌడ్, మహేశ్వరరెడ్డి, మల్లికార్జునరెడ్డి, రైల్వే నాగేంద్ర, ఆర్టీ రమణ, సుంకన్న, వెంకట్రాముడు, శరత్, పట్టణ అధ్యక్షులు కురుకుంద హరి, యువజన విభాగం అధ్యక్షుడు ఆర్ఈ రాజవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.


వలసల గ్రామంలో ...

మండలంలోని మల్కాపురం, వలసల, ఆర్ఎస్ మల్కాపురం గ్రామాలలో బుధవారం మంత్రి బుగ్గన తనయుడు బుగ్గన అర్జున్‌రెడ్డి, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ బద్దల రాజ్‌కుమార్, మాజీ ఎంపీటీసీ బద్దల నాగరాజు, ఉపసర్పంచ్ రాజేశ్వర రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు వలసల హనుమంతురెడ్డి, డి.కె.గోపాల్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని బుగ్గన అర్జున్‌రెడ్డి ప్రజలకు వివరించారు.

అందరికీ న్యాయం

బేతంచెర్ల: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అన్ని సమాజిక వర్గాలకు న్యాయం జరిగిందని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తనయుడు బుగ్గన అర్జున్ రెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలోని జంగాలపేట కాలనీల్లో నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, వాల్మీకి ఫెడరేషన్ డైరక్టర్ మురళీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూర్చిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోమారు ఆశీర్వదించాలని బుగ్గన అర్జున్‌రెడ్డి ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తిరుమలేశ్వర్‌రెడ్డి, నాయకులు లక్ష్మి రెడ్డి, గూని నాగరాజు, నిరంజన్, నాగరాజు, రాఘవేంద్రారెడ్డి, పవన్, అజాం బాషా, మధు సూధన్ రెడ్డి, మద్దిలేటి, సుంకన్న, రమేష్,పాల్గొన్నారు.

చలువ పందిళ్లు ఏర్పాటు


రైల్వే గేట్ వద్ద ఏర్పాటు చేస్తున్న చలువ పందిళ్లు

డోన్ టౌన్ : భానుడి ప్రతాం రోజు రోజుకు పెరుగుతోంది. బుధవారం డోన్ పట్టణంలో గరిష్ఠంగా 42 డిగ్రీలకు చేరుకున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఎండ వేడిమి నుంచి ప్రజలకు ఉపశమనం కలిగేందుకు పట్టణంలో మున్సిపల్ ఆధ్వర్యంలో చలువ పందిళ్లు ఏర్పాటు చేస్తున్నారు. ప్రధాన కూడళ్లలో ప్రజలు ఎక్కువగా వేచి ఉండే ప్రదేశాలను గుర్తించి చలువ పందిళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, కమిషనర్ డాక్టర్ జయరాం తెలిపారు. రైల్వే గేట్లు, పాత బస్టాండ్, బేతంచెర్ల రోడ్డులోని బస్ సెల్టర్ తదితర ప్రాంతాల్లో గత రెండు రోజుల నుంచి చలువ పందిళ్లను ఏర్పాటు చేస్తున్నారు. అధికారుల చర్యలను ప్రజలను అభినందిస్తున్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపునకు విస్తృత ప్రచారం


అవుకులో ప్రచారం నిర్వహిస్తున్న చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి

అవుకు: వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు పోచా బ్రహ్మానందరెడ్డి, కాటసాని రామిరెడ్డి గెలుపు కోసంమండల కేంద్రం అవుకులో చల్లా కుటుంబ సభ్యులు విస్తృత ప్రచారం చేస్తున్నారు. బుధవారం పలు వీధుల్లో వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి, ఉపసర్పంచ్ చల్లా రఘునాథ్ రెడ్డి, నంద్యాల జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి ముడియాల జయచంద్రారెడ్డి, నాయకులు పోతిరెడ్డి శ్రీనివాస రెడ్డి ఇంటింటికీ తిరిగి వైఎస్సార్‌సీపీ పేద ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను, చేసిన అభివృద్ధిని వివరించి కరపత్రాలను అందించారు. ఈ సందర్భంగా చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీనే గెలిపించుకోవాలన్నారు. బనగానపల్లె నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే కాటసాని అన్ని విధాల అభివృద్ధి చేశారని, మరోమారు ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తెలుగు రామప్ప, వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ కార్యదర్శి శేగు వెంకటేశ్వర్లు, బలిజ, ఆర్యవైశ్య, రజక, బెస్త తదితర సంఘాల నాయకులు పాల్గొన్నారు.


సీతారాములకు పూజలు చేస్తున్న కాటసాని ఓబుల్ రెడ్డి, మేధాశ్రీ రెడ్డి


ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న చల్లా రాజశేఖర్ రెడ్డి, చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి


అంకిరెడ్డిపల్లెలో కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

కమనీయం..సీతారాముల కల్యాణం


గుళ్లదూర్తిలో కల్యాణ వేడుకలను తిలకిస్తున్న భక్తులు


సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం


ముక్కమల్లలో సీతారాములకు పూజలు చేస్తున్న పోచ శీలా రెడ్డి దంపతులు


కల్యాణం తిలకిస్తున్న కాటసాని ప్రసాద్‌రెడ్డి, కాటసాని తిరుపాల్‌రెడ్డి, కాటసాని రమాకాంత్‌రెడ్డి

కోవెలకుంట్ల: శ్రీరామ నవమి పండగను పురష్కరించుకుని బనగానపల్లె నియోజకవర్గంలో బుధవారం సీతారాముల కల్యాణోత్సవం కమనీయంగా జరిగింది. కోవెలకుంట్ల పట్టణంతోపాటు గ్రామాల్లో గ్రామాల్లో వెలసిన రామాలయాల్లో వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య సీతాదేవి, శ్రీరాముల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున ఆలయాలకు చేరుకుని స్వామివార్ల కల్యాణాన్ని తిలకించారు. స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి తమ తమ మొక్కులు తీర్చుకున్నారు. భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. సాయంత్రం స్వామివార్ల ఉత్సవ విగ్రహాలతో కోవెలకుంట్ల పట్టణంలో గ్రామోత్సవం నిర్వహించారు.

కొలిమిగుండ్ల: శ్రీరామనవమి పండుగ సందర్భంగా వాడవాడలా జైశ్రీరాం నామం మిన్నంటింది. అంకిరెడ్డిపల్లెలోని రామాలయంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు కేపీ రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. ఆలయాన్ని బెంగళూరు నుంచి ప్రత్యేకంగా తెప్పించిన పూలతో అందంగా అలంకరించారు. కల్యాణ ఘట్టాన్ని వినేందుకు ఆలయం నుంచి మెయిన్ రోడ్డు,వడ్డెర కాలనీలో మైక్‌లు ఏర్పాటు చేశారు. నాదస్వర బృందం సంగీత వాయిద్యాల మధ్య వేద పండితులు శాస్త్రోక్తంగా సీతారాములకు కల్యాణం నిర్వహించారు. మేళతాళాల మధ్య ఉత్సవ విగ్రహాలకు గ్రామోత్సవం చేశారు.

సంజామల: మండల కేంద్రం సంజామలతో పాటు గ్రామాలలో బుధవారం సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ముక్కమల్ల గ్రామంలోని రాముల దేవాలయంలో సీతారాముల కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. కర్నూలు, నంద్యాల జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రచార జోనల్ ఇన్‌చార్జ్ పోచా శీలా రెడ్డి, సతీమణి ఎంపీపీ పోచా రమాదేవి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అవుకు: మండల పరిధిలోని గుండ్లశింగవరంలో సీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కుమారుడు కాటసాని ఓబుల్ రెడ్డి, కోడలు కాటసాని మేధాశ్రీ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా మండల కేంద్రం అవుకులోని ఆంజనేయ స్వామి, బుడగజంగాల కాలనీలోని శ్రీ రాముల ఆలయంలో ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి,ఉపసర్పంచ్ చల్లా రఘునాథ్ రెడ్డి, నంద్యాల జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి ముడియాల జయచంద్రారెడ్డి, నాయకులు పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ గడ్డం ఆదినారాయణ రెడ్డి, ఉమ్మడి పెద్ద మునిరెడ్డి చిట్టిపు మద్దిలేటి రెడ్డి, కాటసాని లక్ష్మిరామి రెడ్డి, ఉమ్మడి పుల్లారెడ్డి, తదితరలు పాల్గొన్నారు.

బనగానపల్లె రూరల్ : మండల కేంద్రం బనగానపల్లెతోపాటు గ్రామాల్లో బుధవారం సీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది. బనగానపల్లె పట్టణంలోని ఆంజనేయస్వామి ఆలయంలో శ్రీసీతారాముల కల్యాణం ఆలయ గౌరవాధ్యక్షులు కాటసాని రమాకాంత్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. సీతమ్మ తరపున నూకల విజయ కుమార్ దంపతులు, రాములోరి తరపున స్వర్ణ సోమశేఖర్ దంపతులు కూర్చుని కలాణం అంగరంగవైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సోదరులు సీనియర్ వైఎస్సార్‌సీపీ నాయకులు కాటసాని ప్రసాద రెడ్డి, అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, గుండ్లశింగ వరం సర్పంచ్ కాటసాని రమాకాంత్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.

భద్రాది తరహాలో కల్యాణ వేడుకలు

కోవెలకుంట్ల: మండలంలోని గుళ్లదూర్తి గ్రామంలోని సీతారామాశ్రమంలో భద్రాచలం తరహాలో సీతారాముల కల్యాణం కమనీయంగా జరిగింది. కల్యాణ మహోత్సవానికి ముందు ప్రధాన అర్చకులు రామకృష్ణ, రామాచార్యుల ఆధ్వర్యంలో యజ్ఞం, హోమం, విష్ణుసహస్రనామార్చన నిర్వహించారు. వేడుకలను తిలకిచేందుకు గుళ్లదూర్తితో పాటు పొట్టిపాడు, అల్లూరు, కోవెలకుంట్ల, క్రిష్టిపాడు, తదితర గ్రామాలకు చెందిన భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. శ్రీరామ నవమి పండగను పురష్కరించుకుని ఆశ్రమ ఆవరణలో గురువారం నుంచి మూడు రోజులపాటు తిరుణాల నిర్వహించనున్నట్లు ఆశ్రమ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని కలిసిన షేక్ ఇస్మాయిల్ సాహెబ్


ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని కలిసిన వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్ సాహెబ్

బనగానపల్లె రూరల్ : పట్టణంలో దర్గా ఏ గఫారీయా ఉర్సు సందర్భంగా బనగానపల్లెకు బుధవారం వచ్చిన కమలాపురం దర్గా ఏ గఫారియా దర్గా ఉప పీఠాధిపతి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ ఇస్మాయిల్‌సాహెబ్‌కు శిష్యబృందం, మైనార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు. అవుకుమెట్ట నుంచి మోటార్ సైకిల్ ర్యాలీతో ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ర్యాలీగా పాత బస్టాండ్, ఆస్థానం రోడ్డు, పెట్రోల్ బంకు మీదుగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహం చేరుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని షేక్ ఇస్మాయిల్ సాహెబ్ మర్యాదపూర్వకంగా కలిశారు. వివిధ అంశాలపై చర్చించారు. అలాగే షేక్ ఇస్మాయిల్ సాహెబ్‌ను ఎమ్మెల్యే కాటసానిరామిరెడ్డి దుశ్శాలువాతో సన్మానించారు. దర్గా ఏ గఫారియా శిష్య బృందాన్ని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి పరిచేయం చేసి ఉర్సు ఆహ్వాన పత్రికలను ఎమ్మెల్యేతో పాటు జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, కాటసాని ఓబులరెడ్డికి కమలాపురం దర్గా ఏ గఫారియా ఉప పీఠాధిపతి షేక్ ఇస్మాయిల్‌సాహెబ్ అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి అత్తార్ జాహెద్‌హుస్సేన్, మాజీ ఎంపీటీసీ సభ్యులు అబ్దుల్‌ఫైజ్, దర్గా ఏ గఫారియా శిష్య బృందం రబ్బాని, గౌండ ఖాజామోహిద్దిన్, సెక్రటరీ ఖాజా మోహిద్దిన్, సునార్ ఆసిఫ్, గాజులవలి, కంబగిరి, సురేష్ పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే కాటసాని ఎన్నికల ప్రచారం

కోవెలకుంట్ల: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కోవెలకుంట్ల మండలంలో గురువారం ప్రచారం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బీవీ నాగార్జునరెడ్డి తెలిపారు. వెలగటూరు, బిజనవేముల, ఎం. గోవిందిన్నె, పెద్దకొప్పెర్ల, చిన్నకొప్పెర్ల, వల్లంపాడు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం, రోడ్‌షో కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. ఆయా గ్రామాలకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని రోడ్‌షోను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.